www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 27 ఫిబ్రవరి 2024 | 5 | కాకినాడ

జిజిహెచ్ వికేంద్రీకరణ అత్యవసరం

ప్రజాశక్తి - కాకినాడ

జిజిహెచ్ వికేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఉందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి మండలి నిర్వహణ ఎక్కువ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందాన ఉందన్నారు. ఫలితంగానే ఒక బెడ్‌పై ముగ్గురు రోగులకు వైద్యం అందించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వికేంద్రీకరణ పేరిట జిల్లాల సంఖ్యను పెంచిన ప్రభుత్వం కొత్త జిల్లాల్లో ప్రభుత్వాసుపత్రుల వికేంద్రీకరణ చేయలేదన్నారు. లిఫ్ట్ మరమ్మతులకు గురికావడం, నిర్మాణం కాని భవనాలు, గుండెవ్యాధి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ సేవలు లోపించడం వంటివి జరుగుతున్నాయని అన్నారు.

సీటు... పోటు..!

- అసంతృప్తిలో ఆశావహులు
- టిడిపి, జనసేన శ్రేణుల్లో నిరసన గళం
- సోషల్ మీడియా వేదికగా ఆవేదన
- అసమ్మతితో జిల్లాలో వేడెక్కిన రాజకీయం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

టిడిపి - జనసేన ఇటీవల ఉమ్మడిగా ప్రకటించిన అసెంబ్లీ స్థానాల సీట్ల వ్యవహారం ప్రస్తుతం ఆ పార్టీలకు తలనొప్పిగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలి జాబితాలో రెండు జనసేన, 9 టిడిపి స్థానాలను ప్రకటించగా ఆయా స్థానాల్లో టికెట్లు దక్కని పలువురు ఆశావహులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఇప్పటివరకు టికెట్ వస్తుందని నియోజకవర్గంలో ఎదురుచూసిన వారికి అనూహ్య రీతిలో మార్పులు చోటు చేసుకోవడంతో అధినేతలపై తీవ్రస్థాయిలో మండి పడుతూ వారి తీరును దుయ్యబడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా టిక్కెట్టు దక్కని నేతల కేడర్ అధిష్టానం నిర్ణయాలపై తమ అభిప్రాయాలను వెళ్లడిస్తున్నారు. జగ్గంపేట, పి.గన్నవరం, పెద్దాపురం, రాజమహేంద్రవరం రూరల్ వంటి బలంగా ఉన్న నియోజకవర్గాల్లో జనసేనకు టికెట్లు దక్కకపోవడంతో తీవ్రస్థాయిలో అసంతృప్తిని సామాజిక మాధ్యమాల వేదికగా వెళ్లగక్కుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పొత్తు పార్టీల్లో చోటుచేసుకున్న పరిణామాలు జిల్లా రాజకీయాలను మరింత వేడెక్కించాయి.

జగ్గంపేటలో టిడిపి నేత జ్యోతుల నెహ్రూకి టికెట్ కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర గత రెండు రోజులుగా గోకవరం మండలం అచ్యుతాపురంలో అంతిమ నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు టిక్కెట్ తనకే దక్కుతుందని ఆశతో ఎదురుచూస్తుండగా పొత్తులో భాగంగా టిడిపికి కేటాయించడంతో భంగపడ్డారు. ఇటీవల మంగళగిరిలో జరిగిన సమావేశానికి వెళ్లినప్పుడు కూడా టిక్కెట్ తనకే వస్తుందని అధిష్టానం నుంచి సంకేతాలు అందాయని, అయితే తొలి జాబితాలో దక్కకపోవడంతో పవన్ కళ్యాణ్ తనను మోసం చేశారని ఆరోపిస్తున్నారు. 48 గంటల్లోగా అధిష్టానం నుంచి బుజ్జగింపులు రాకపోతే తన భవిష్యత్తు కర్తవ్యాన్ని కార్యకర్తలతో ఆలోచించి ప్రకటిస్తానని ఈ సందర్భంగా ఆయన హెచ్చరిస్తున్నారు. గత రెండు రోజులుగా జనసేన కార్యకర్తలతోపాటు టిడిపి నాయకులు సహా వైసిపి కార్యకర్తలు సైతం సూర్యచంద్రను పరామర్శిస్తున్నారు. అయితే పొత్తులో భాగంగా టిక్కెట్ దక్కించుకున్న జ్యోతుల నెహ్రూ ఇప్పటివరకు ఆయన్ను కలవకపోవడం చర్చనీయంశంగా మారింది. టిక్కెట్టు తనకు కాకుండా సూర్యచంద్రకు ఇస్తే సహకరించేది లేదని గతంలో జ్యోతుల నెహ్రూ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఇరువురి మధ్య వివాదాలు నడుస్తున్నాయి. దీంతో నెహ్రూకి జనసేన నుంచి సహకారమందే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో సూర్యచంద్ర తన భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా వైసిపిలో చేరతారనే ప్రచారం నియోజకవర్గంలో గట్టిగా జరుగుతోంది.

మరోవైపు పెద్దాపురంలోనూ అసంతృప్తి జ్వాలలు కొనసాగుతున్నాయి. మూడోసారి కూడా పెద్దాపురంలో చిన్న రాజప్పకే టికెట్ దక్కడంతో ఆ సీటుపై ఆశలు పెంచుకున్న జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మల రామస్వామి రెండు రోజుల క్రితం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో తన అసహనాన్ని వ్యక్తం చేశారు. చినరాజప్ప జన సైనికులు అందరికీ భరోసా ఇస్తేనే జనసేనలో కొనసాగుతాన్నారు. ఈ సందర్భంగా టికెట్ దక్కకపోవడంతో కార్యకర్తల ఎదుటే కన్నీరు పెట్టుకుని బోరును విలపించారు. పిఆర్‌పి నుంచి, ఆ తర్వాత జనసేన ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత ఆస్తులు అమ్ముకుని పార్టీని నడపానని చెప్పుకున్నారు. నియోజక వర్గ కార్యకర్తలకు అధినేత పవన్ కళ్యాణ్ వచ్చి భరోసా ఇవ్వాలని లేకుంటే త్వరలో తన కార్యాచరణ ప్రకటిస్తానని తుమ్మల బాబు ఈ సందర్భంగా హెచ్చరించారు. కాకినాడ రూరల్‌లో జనసేన ఇన్‌ఛార్జ్ పంతం నానాజీకి టిక్కెట్ దక్కడంతో టిడిపి సీనియర్ నేత మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంత లక్ష్మి ఇంటి వద్ద సోమవారం హైడ్రామా నడిచింది. మాజీ ఎంఎల్‌ఎ భర్త పిల్లి సత్తిబాబుకు టికెట్ ఇవ్వాలంటూ టిడిపి కార్యకర్త ఒకరు ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా రమణయ్యపేటలోని పిల్లి సత్తిబాబు నివాసానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరుకుని టిక్కెట్ దక్కకపోవడంతో టిడిపికి రాజీనామా చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అన్యాయం చేసిన పార్టీలో కొనసాగ డానికి వీలు లేదంటూ మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామంటూ ఈ సందర్భంగా హెచ్చరించారు.

అటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనూ టిక్కెట్ల రగడ కొనసాగుతోంది. కొత్తపేటలో పార్టీ బలంగా ఉన్నా టికెట్ కేటాయించకపోవడం సరికాదంటూ జనసేన కేడర్ ప్రకటిస్తున్న అసంతృప్తి తారాస్థాయికి చేరింది. జనసేన నుంచి బండారు శ్రీనివాస్ కచ్చితంగా గెలిచే అవకాశం ఉన్న టిక్కెట్ కేటాయించకపోవడంతో కార్య కర్తలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అధిష్టానంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. ముమ్మిడివరంలో పితాని బాలకృష్ణకు టికెట్ దక్కకపోవడంతో ఆదివారం మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లి పార్టీ పెద్దలతో చర్చించారు. సానుకూలమైన నిర్ణయం ప్రకటించకపోతే భవిష్యత్తు కార్యాచరణ తామే ప్రకటిస్తామంటూ ఈ సందర్భంగా హెచ్చరించినట్లు సమాచారం. అయితే వేరేచోట టికెట్ కేటాయించేలా ఆలోచనలు చేస్తున్నట్లు పార్టీ పెద్దలు బాలకృష్ణకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినట్లు సమాచారం.

కాకినాడ రూరల్ టిడిపి మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి ఇంటి బయట ఒంటిపై డీజిల్ పోసుకుని నిరసన తెలుపుతున్న టిడిపి కార్యకర్త

నిరవధిక దీక్ష చేపట్టిన జగ్గంపేట జనసేన నాయకుడు సూర్యచంద్ర

ఎన్నికల నిబంధనలపై సమగ్రమైన అవగాహన

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై సమగ్రమైన అవగాహన తెచ్చుకుని విధుల నిర్వహణలో సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం 2024 అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికలలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుపై ఎంసిసి, వ్యయం పరిశీలకులు, విఎస్‌టి, వివిటి, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి బృందాలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణకు హజరైన వివిధ బృందాలకు చెందిన అధికారులు ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ముఖ్యపాత్ర పోషించాల్సి వుంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను నిష్పక్షపాతంగా అమలు చేయాలని సూచించారు. ఏ పరిస్థితుల్లో ఏ విధంగా చర్యలు తీసుకోవాలో ఇసిఐ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో తెలియ జేయడం జరిగిందని వివరించారు. ప్రతి దానిని నిష్పక్షపాతంగా అమలు చేయవలసి ఉందని తెలిపారు. ఎంసిసి అమలుపై ప్రతిరోజు నివేదికలు అందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సివిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని చెప్పారు. ఫిర్యాదు వచ్చిన 24 గంటల లోపల ఆర్ఒ ఫిర్యాదులకు నివేదికలు ఇసిఐకి అందచేయాలని సూచించారు. కొన్ని బృందాలు ఇఎస్‌ఎంఎస్ ద్వారా మాత్రమే రిపోర్టులు, నివేదికలు పంపించాలని సూచించారు. గతంలో రిపోర్టులు మాన్యువల్‌గా పంపించేవారని ప్రస్తుతం మాన్యువల్‌గా ఆదేశాలు ఇవ్వడంగానీ రిపోర్టులు పంపించడంగాని అన్ని ఇఎస్‌ఎంఎస్ ద్వారా జరుగుతాయని చెప్పారు. ప్రతి ఎన్నికల అధికారికి ఇఎస్‌ఎంఎస్ నిర్వహణకు ఒక లాగిన్ ఇవ్వడం జరుగుతుందని, ఆ లాగిన్ ద్వారానే ఆదేశాలు వస్తాయని నివేదికలు కూడా పంపించాల్సివుంటుందని తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఇఎస్‌ఎంఎస్‌ను డౌన్లోడ్ చేసుకుని అధికారి హోదా, మొబైల్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి లాగిన్‌ను ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసిసి నోడల్ అధికారి, డిపిఒ భారతి సౌజన్య, ఐటీ నోడల్ అధికారులు ఎన్ఐసిడిఐఒ సుబ్బారావు, ట్రైనింగ్ నోడల్ అధికారి, కాకినాడ డిఎల్‌డిఒ నారాయణమూర్తి, పెద్దాపురం డిఎల్‌డిఒ ప్రసాదరావు, ఎంసిసి టిమ్ సభ్యులు, ఎన్నికల వ్యయం పరిశీలకులు, ఎఫ్‌ఎస్‌టి, ఎస్‌ఎస్‌టి బృందం సభ్యులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కరప

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 1న జరిగే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గణేష్ భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని, నిలుపుదల చేస్తూ ఇచ్చిన 1214 మెమోని తక్షణం రద్దు చేయాలని, 2019 నుంచి పెండింగ్లో పెట్టిన క్లైముల పరిహారాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున కార్మికులంతా మార్చి 1న పెద్దఎత్తున చలో కలెక్టరేట్‌లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, కామిరెడ్డి సురేష్, యూనియన్ సభ్యులు నున్న తాతీలు, శివ, సుబ్రమణ్యం, నూకరాజు, వై. సుబ్రమణ్యం, రాంబాబు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

వారంలోగా ద్వారంపూడి క్షమాపణ చెప్పాలి

- మత్స్యకార ప్రాంతాలకు వస్తే తలుపులు మూసి నిరసన - ఫిషర్మెన్ జెఎసి, మత్స్యకార కుల సంఘాల పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

మత్స్యకారుల పట్ల ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణను వారం రోజుల్లో చెప్పాలని మాజీ మంత్రి, పుదిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్లో ఎపి ఫిషర్మెన్ జెఎసి, ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కుల సంఘ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల 17న ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు (కొండ బాబు)పై వ్యక్తిగతంగా మాట్లాడుతూ అనంతరం మత్స్యకార జాతిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశా రన్నారు. అప్పటినుంచి మత్స్యకారులు పలు విధాలుగా ఆవేదనలు వ్యక్తం చేసినా ద్వారంపూడి వైఖరిలో మార్పు రాలేదన్నారు. ద్వారంపూడి వ్యాఖ్యలు చేసి పది రోజులైనా ఇప్పటివరకు మత్స్యకార జాతికి క్షమాపణ చెప్పకపోవడం పట్ల ఆయన అహంకార వైఖరి అర్థమవుతోందన్నారు. వనమాడిని వ్యక్తిగతంగా విమర్శిస్తే తాము పట్టించుకోమని మత్స్యకార జాతిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం వల్ల దేశ విదేశాల్లో ఉన్న మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. మరో వారం రోజుల లోగా మత్స్యకార జాతికి క్షమాపణ చెప్పా లని లేనిపక్షంలో కార్యాచరణ రూపొంది స్తామంటూ మల్లాడి హెచ్చరించారు. సంఘ రాష్ట్ర నాయకులు సైకం రాజశేఖర్, బర్రి ప్రసాద్ మాట్లాడుతూ ద్వారంపూడి అహంకారానికి అడ్డుకట్ట వేయాలని పిలుపు నిచ్చారు. ఆయన ఓట్ల ప్రచార నిమిత్తం మత్స్యకార ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు మత్స్యకారులు ఇంటి తలుపులు మూసివేసి నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్‌సి బలసాలి ఇందిర, మత్స్యకార నాయకులు మల్లాడి రాజు, తుమ్మల సునీత, తుమ్మల రమేష్, కోలా ప్రసాద్‌వర్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

జిజిహెచ్‌లో ధర్నా చేస్తున్న కార్మికులు

24వ రోజుకు జిజిహెచ్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

జిజిహెచ్ శానిటేషన్ కార్మికులు చేస్తున్న ఆందోళన సోమవారం నాటికి 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకటరమణ మాట్లాడుతూ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని 24 రోజుల నుంచి ఆందోళన చేస్తున్న కాంట్రాక్టర్ గాని, జిజిహెచ్ అధికారులు గాని పట్టించుకోవడంలేదన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోతే సమ్మె చేయడానికైనా కార్మికులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఇవ్వాలని, పిఎఫ్ సొమ్ము యజమాని వాటా, కార్మికుల వాటా, రెండు వాటాలు కార్మికుల జీతం నుంచి కట్ చేస్తున్నారని ఇది చట్ట విరుద్ధమని అన్నారు. చట్టాన్ని అమలు చేయవలసిన అధికారులు చొరవ తీసుకోవటం లేదన్నారు. జిజిహెచ్ శానిటేషన్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారంలో ఆలస్యం చేస్తే శానిటేషన్ కార్మికులకు మద్దతుగా సిఐటియు అనుబంధ సంఘాలు పోరాటానికి దిగడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.విజయ్ కుమార్, జె.శేషుబాబు, ఎస్.వాసు, ఎం.రవిశంకర్, ఆర్.రమేష్, కె.పద్మావతి, ఎం.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ టిడిపిలో ఆగ్రహ జ్వాలలు

-అనంతలక్ష్మి ఇంటి వద్ద కార్యకర్తల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ టిడిపి మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సోమవార ఆమె నివాసం వద్దకు పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు చేరుకొని పిల్లి అనంతలక్ష్మికి అన్యాయం జరిగితే ఊరుకోనేది లేదంటూ నినాదాలు చేశారు. న్యాయం జరగకపోతే టిడిపికి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. టిడిపికి పిల్లి అనంతలక్ష్మి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఒక కార్యకర్త ఒంటిపై డీజిల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆ యువకుడిపై పిల్లి అనంతలక్ష్మి నీళ్లు పోసి సంయమనం పాటించాలని కోరారు. ఈ సందర్భంగా టిడిపి ఫ్లెక్సీలను చించివేసి దహనం చేశారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ మార్చి ఒకటి, రెండు తేదీల్లో చంద్రబాబుతో సమావేశం ఉందని, ఆ సమావేశంలో చంద్రబాబు స్పందనను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కార్యకర్తల అభీష్టం మేరకు అవసరమయితే పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

మాజీ ఎంఎల్‌ఎ అనంతలక్ష్మిని చుట్టిముట్టిన టిడిపి శ్రేణులు

యువతలో స్ఫూర్తిని నింపడమే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

భారత సాయుధ దళాల కార్య కలాపాలపై యువతలో స్ఫూర్తిని రగిలించడమే లక్ష్యమని ఎంపి వంగా గీత అన్నారు. కాకినాడ బీచ్‌లో కుడా నిధులు రూ. 5.89 కోట్లతో ఏర్పాటు చేసిన టిఎం-142ఎం విమాన ప్రదర్శనశాలను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రక్షణరంగంలో నౌకా దళంలో సుదీర్ఘంగా 30 సంవత్సరాలపాటు సేవలు అందించిన ఎయిర్ క్రాఫ్ట్‌ను కాకినాడ బీచ్ పార్క్‌లో ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. ఎంఎల్‌ఎ కురసాల కన్న బాబు మాట్లాడుతూ చాలాకాలంగా కలలుగన్న ప్రాజెక్టు నేడు అందు బాటులోకి రావడంతో చాలా సంతో షంగా ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ 30 సంవత్స రాలపాటు భారత రక్షణ రంగంలో సుదీర్ఘంగా సేవలు అందించిన ఈ ఎయిర్ క్రాఫ్ట్ కాకినాడలో బీచ్ పార్క్‌లో ఏర్పాటు చేయడం గొప్ప విశేష మన్నారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ నేవీ చీఫ్ సుధీప్, కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జె.వెంకటరావు, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కుడా విసి, ఎండి పి.రామకృష్ణ, రూరల్ జడ్‌పిటిసి సభ్యులు ఎన్.రామకృష్ణ, పాల్గొన్నారు.

విమానం వద్ద ఎంపి గీత, ఎంఎల్‌ఎలు కురసాల, ద్వారంపూడి

హాస్టల్ భవనం కోసం ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని జగన్నాథపుర్‌లో ఉన్న వెనుక బడిన తరగతుల సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్ కు నూతన భవన నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎస్ఎఫ్ఐ బృందం ఇందుకు సంబంధించిన వినతిపత్రాన్ని అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, కాకినాడ నగర అధ్యక్షులు సంజయ్ మాట్లాడుతూ వెనుక బడిన తరగతుల కళాశాల బాలికల వసతి భవన్ శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఈ భవనంలో సుమారు 100కిపైగా విద్యార్థినులు ఉంటున్నారన్నారు. ఈ హాస్టల్ శిథిలావస్థకు చేరడంతో వర్షాలు వచ్చే సమయంలో స్లాబ్ నుంచి వర్షపు నీరు నేరుగా గదుల్లోకి చేరుతుందన్నారు. దీంతో విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులకు తెలియజేసినా కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్తూనే మరో పక్కనే సంక్షేమ వసతి గృహాలను గాలికి వదిలేస్తుందన్నారు. భవనం శిథిలావస్థకు చేరడం వల్ల ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందనే ఆందోళనలో కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నారని అన్నారు. జరగరానిది జరగకముందే అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్పందనలో వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పవర్ లిఫ్టింగ్‌లో హెచ్‌సికి ప్రథమ స్థానం

విజేతను అభినందిస్తున్న డిఎస్‌పి లతాకుమారి

ప్రజాశక్తి - గండేపల్లి

ఈ ఏడాది ఉమ్మడి గోదావరి జిల్లాల స్థాయిలో జరిగిన ఓపెన్ కాంపిటీషన్లో పవర్ లిఫ్టింగ్ మాస్టర్స్ కేటగిరీలో స్థానిక స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గుబ్బల శ్రీనివాస నారాయణ మూర్తి ప్రథమ స్థానం, బెంచ్ ప్రెస్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక స్టేషన్లో సోమవారం జరిగిన అభినందన సభలో డిఎస్‌పి కె. లతాకుమారి పాల్గొని విజేతను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 54 సంవత్సరాల వయసులో కూడా ఓపెన్ కాంపిటీషన్‌లో పోల్గొని ప్రథమ స్థానం గెలుపొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేత శ్రీనివాస నారాయణమూర్తి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలోకి క్రీడా కోటాలో 1990 సంవత్సరంలో పోలీసు ఉద్యోగాన్ని చేపట్టానని తెలిపారు. ఇప్పటి వరకూ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సుమారు 20 గోల్డ్ మెడల్స్ సాధించినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఏలూరు రేంజ్ తరపున వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని రెండు సిల్వర్, మూడు బ్రాస్, మొత్తం ఐదు పథకాలను సాధించానని,అధికారుల ప్రోత్సాహంతోనే తాను ఇన్ని మెడల్స్ ను సాధించానని భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధిస్తానని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పలువురికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నడ సతీష్ కుమార్ సోమవారం మండలంలోని పలువురిని పరామర్శించారు. స్థానిక గుత్తులవారి పాలెంకు చెందిన సీనియర్ పాత్రికేయుడు గుత్తుల మల్లేశ్వరరావు తండ్రి వెంకటేశ్వ రరావు అనారోగ్యం తో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను సతీష్ కుమార్ పరామర్శించారు. అలాగే కోరంగి గ్రామం చినబొడ్డు వెంకటాయపాలెంకు చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు వైదాడి శ్రీనివాస్ భార్య లక్ష్మీదుర్గ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తాళ్లరేవు గ్రామానికి చెందిన కేమిశెట్టి నాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, ఉప సర్పంచ్ భైరవమూర్తి, వైసిపి నాయకులు కొపనాతి నాగరాజు, కాశి లక్ష్మణస్వామి, అంకాడి అంజిబాబు, బొంతు మోహన్, ఆకుల వెంకన్న, ఎంపిటిసి సభ్యులు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరరావును పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ పొన్నాడ

కార్టూ'నిజం'

అన్నింటిలోనూ దౌర్జన్యాలు, గూండాయిజం, దొంగోట్లు, రిగ్గింగూ... కష్టం సార్?

ఒడిగోస్ సిఇఒ వినోద్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎస్ఎంఆర్‌వి ఒడిగోస్ టెక్నాలజీస్ మేనేజింగ్ పార్టనర్ వార వినోద్‌కు హైదరాబాద్ ఎక్సెన్స్ అవార్డు లభించింది. స్థానిక రమణయ్య పేటలోని 3 ఎపిఎస్‌పి బెటాలియన్ వద్ద గల జెఎస్ఎంఆర్‌వి ఒడిగోస్ కార్యాలయంలో సోమవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా వార వినోద్ మాట్లాడుతూ ఆదివారం మనోహర్ హోటల్‌లో జరిగిన హైదరాబాద్ ఎక్సెన్స్ అవార్డ్స్ ప్రధానోత్సవంలో టాలీవుడ్ హీరోయిన్ ప్రణీత సుభాష్ చేతుల మీదుగా బెస్ట్ ఐటి ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (సాఫ్ట్వేర్ అండ్ వెబ్ డిజైన్) కేటగిరీలో హైదరాబాద్ ఎక్సెన్స్ అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తిరాజు మాట్లాడుతూ అంత్యంత విలువలతో కూడిన శిక్షణ ఇవ్వడం వల్ల ఈ అవార్డు వచ్చిందని అన్నారు. పోస్టల్ యూనియన్ నాయకలు వార సత్యనారాయణ మాట్లాడుతూ జెఎస్ఎంఆర్‌వి ఒడిగోస్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. అవార్డు గెలుచుకున్న జెఎస్ఎంఆర్‌వి ఒడిగోస్‌ను రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ జంగా గగారిన్, వాసిరెడ్డి ఏసుదాస్, డాక్టర్ పివివి.సత్యనారాయణ, ధర్మరావు, రేఖారెడ్డి, బాలాజీ, జాషువ గిరి, మచ్చ బుజ్జి, జిం విల్సన్, మేరీ జ్యోతి తదితరులు అభినందించారు.

అవార్డును స్వీకరిస్తున్న అడిగోస్ మేనేజింగ్ పార్టనర్ వినోద్

నేరాలు ఘోరాలు

వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కుటుంబసభ్యుల పలకరింపు కరువై ఓ మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానిక కాకినాడరూరల్ మండలం బోట్ క్లబ్ వద్ద చోటుచేసుకొంది. సర్పవరం పోలీసులు అందించిన వివరాలు ప్రకారం.. కాకినాడ కాశ్ల సరోజ (70) తన భర్తతో కలిసి గత కొంతకాలంగా నాగమల్లి తోట బోట్ క్లబ్ ఏరియాలో నివసిస్తున్నారు. భర్త బ్యాంకులో పనిచేసి రిటైర్ అయ్యారు. పిల్లలు దూర ప్రాంతాల్లో తమ ఉద్యోగాల నిమిత్తం వెళ్లిపోయారు. ఈక్రమంలో తనతో మాట్లాడడానికి ఎవరూ లేరంటూ బాధపడుతూ ఉండేవారు. మానసికంగా ఇబ్బంది పడటంతోపాటు, ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. సోమవారం ఉదయం బోట్ క్లబ్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని సహాయ చర్యలు చేపట్టి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అట్రాసిటీ కేసు నమోదు

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలంకకు చెందిన ముత్తాబత్తుల రవిని కులం పేరుతో దూషించి దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గుండాబత్తుల తరుణ్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశామని నగరం ఎస్ఐ పి.సురేష్ తెలిపారు. శనివారం రాత్రి తనపై దాడి చేసారని రవి ఫిర్యాదు చేసారన్నారు. రవిపై తరుణ్ చేసిన ఫిర్యాదుపై కూడా కౌంటర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గాయపడిన యువకుడు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రోడ్డు ప్రమాదంలో గాయపడి అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అమలాపురానికి చెందిన యండమూరి లోకేష్(22) సోమవారం మృతి చెందాడు. ఈ నెల 18న సిరిపల్లి మునిపల్లి రోడ్లో వెళ్తూ మండల పరిధిలోని అనాతవరం పంచాయతీ గుబ్బలవారి పాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఆ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లోకేష్ సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మతదేహానికి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో ముమ్మిడివరం సిఐ ఎన్ కొండయ్య పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - గండేపల్లి

గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి కె.లతాకుమరి అన్నారు. ఇటీవల మండలంలోని మురారి గ్రామ సమీపంలోని పోలవరం కాలువ పుంత రోడ్డులో గంజాయిని రవాణాకు సిద్ధం చేస్తున్న నిందుతులను పట్టుకోవడంలో రైతులు సహకారం వల్లే సాధ్యమయ్యిందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో విశేష ప్రతిభను కనబర్చిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్స్ వీరబాబు, కాశి, శివరామకృష్ణలను డిఎస్‌పి నగదు రివార్డులతో అభినందించారు. గంజాయి, సారా ఇతర అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. మురారి గ్రామస్తులైన రాజు, దుర్గ ప్రసాద్‌లను సత్కరించారు. అలాగే గ్రామాల్లో పేకాట, గూండాట, మద్యం మొదలగు అసాంఘిక కార్య కలాపాల సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో జగ్గంపేట సిఐ ఎస్. లక్ష్మణరావు పోల్గొన్నారు.

ఒఎన్‌జిసి పరిహారం ప్రభుత్వ ఖాతాలో జమ

ప్రజాశక్తి - యానాం

మత్స్యకారులకు సంబంధించి ఒఎన్‌జిసి చెల్లించాల్సిన నష్టపరిహారం పుదుచ్చేరి ప్రభుత్వ ఖాతాలో సోమవారం జమ చేసినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి త్వరలో ప్రభుత్వ ఖాతా నుంచి 5289 మంది లబ్ధిదారులకు నేరుగా తమ బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. మత్స్యకారులు ఎవరు ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన పనిలేదని అన్నారు.

వైభవంగా వీరభద్రుని సంబరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పలుచోట్ల వీరభద్రుని సంబరాలు వైభవంగా జరిగాయి. ప్రధానంగా సుంకరపాలెంలో నరహరిశెట్టి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ తీర్ధ మహోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పలు సాంస్కృతిక నృత్యాలతో వీరభద్రుని ఊరేగిస్తూ పలు గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ గద్దె వద్ద నేతికుండలో వెలసిన వీరన్నబాబును అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస అశోక్ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల సౌకర్యార్థం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా తాళ్లరేవు రోళ్లవారి వీధిలో వేంచేసియున్న వీరభద్రుని ఆలయం వద్ద అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలలో నరహరిశెట్టి వీరబాబు, నరహరిశెట్టి విఘ్నేశ్వరరావు. ధనబాబు, కామిరెడ్డి గంగరాజు, కళిరెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ స్కూల్ విద్యార్థులతో కూరగాయల మార్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ప్రతిభ పాఠశాలలో సోమవారం ఎల్‌కెజి, యుకెజి, 1వ తరగతి చిన్నారులు ఏర్పాటు చేసిన వెజ్ ఫెస్ట్ (మోడల్ కూరగాయల సంత)ను పాఠశాల కరెస్పాండెంట్ ఎస్‌వివిజి ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పాఠాశాల్లో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ విద్యార్థులకు తమ నిత్యజీవితంలో, సమాజం ఎలా ముడిపడి ఉంటుందో తెలుసుకోవడమేగాక, వాటి ఉపయోగాలు కూడా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు కూడా తమపిల్లలను మార్కెట్లు, బ్యాంకులు, మొదలగు వాటికి తీసుకునివెళ్లి వాటి పనితీరు, ఉపయోగాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.సునీత, వైస్- ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సంఘటనా ప్రాంతంలో చెల్లాచెదురుగా ఉన్న మృతదేహాలు

ప్రత్తిపాడులో సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. మృతులు బాపట్ల జిల్లా నక్కబొక్కలపాడుకు చెందిన వారు. ప్రత్తిపాడు సిఐ శేఖర్‌బాబు తెలిపిన వివరాల మేరకు ఒడిశా నుంచి బాపట్లకు వైపు వెళ్తున్న లారీ టైరు పంక్చర్ కావడంతో ప్రత్తిపాడులోని పాదాలమ్మ గుడి వద్ద 216వ నెంబర్ జాతీయ రహదారి పక్కన నిలిపారు. లారీ డ్రైవర్ నక్కబొక్కలపాడుకు చెందిన దాసరి శివప్రసాద్ ఈ విషయాన్ని అదే రూటులో మరో లారీలో వస్తున్న అతని సోదరుడు దాసరి కిశోర్‌కు తెలిపారు. దీంతో కిశోర్ కూడా లారీలో అక్కడకి చేరకున్నారు. పాదాలమ్మ గుడివద్ద వృద్ధాశ్రమంలో పనిచేస్తున్న మలికి లోవరాజు సాయంతో శివ ప్రసాద్, కిశోర్, లారీ క్లీనర్ బండి నాగయ్య పంక్చరు పడిన లారీ టైరును బాగు చేస్తున్నారు. ఈ సమయంలో విశాఖ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వేగంగా వచ్చి వీరిని ఢీకొని ఆగకుండా వెళ్లి పోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్లు దాసరి శివ ప్రసాద్(43), దాసరి కిశోర్(37), బండి నాగయ్య(27), స్థాని కుడు మలికి లోవరాజు(30) అక్కడి కక్కడే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమచారం అందు కున్న పత్తిపాడు సిఐ శేఖర్ బాబు, ఎస్ఐ పవనకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఢీకొట్టి వెళ్లిపోయిన బస్సును రాజానగరంలో పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు.

సామర్లకోట విద్యార్థినికి జాతీయస్థాయి ర్యాంక్

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శ్యామ్‌సుందర్

మహారాష్ట్రకు చెందిన మాస్టర్ ఆర్ట్ కాంపిటీషన్ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళ పోటీల్లో పట్టణంలోని తోట గోపాలకృష్ణ మునిసిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం పాఠశాల హెచ్‌ఎం టి.శ్యాంసుందర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పులి. బ్యూల అనే విద్యార్థిని జాతీయ స్థాయిలో 4 వ ర్యాంక్ సాధించిందన్నారు. అంతేకాకుండా పాఠశాలకు చెందిన మరో ఆరుగురు విద్యార్థులు బెస్ట్ పెర్ఫార్మర్స్‌గా నిలిచి మెడల్స్‌ను, సర్టిఫికెట్స్‌ను సాధించారు. పతకాలను సాధించిన విద్యా ర్థులను, వారికి శిక్షణ ఇస్తూ ఉన్నతస్థాయికి తీసుకువెళ్తున్న చిత్రకళ ఉపాధ్యాయుడు టి. మణికంఠను పాఠశాల యాజమాన్యం, సహోపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంటి. శ్యాంసుందర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనవాసాల మధ్య చేపల వ్యాపారం

-వ్యర్థాలు, దుర్వాసనతో ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - యానాం

ఇంటిపక్కనే చేపలు అమ్ముతున్న వ్యాపారులు

యానాం ఫెర్రీ రోడ్డు, వెంకటరత్నం నగర్ కొత్త మసీదు వీధిలో జనవాసాల మధ్య చేపలు, రొయ్యల వ్యాపార కార్యకలాపాలతో ప్రజలకు ఇక్కట్లు పడుతున్నారు. నివాసాలకు దూరంగా చేయవలసిన వ్యాపారం ఇళ్ల మధ్యలో చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా రాత్రీ పగలు చేపలు వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతుందని ప్రజలు చెబుతున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారుతున్నాయిని, కుక్కలు, కోళ్లు, కాకులు వ్యర్థాలను ఇళ్ల మధ్య రోడ్లపై వదిలేస్తుండటతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ డ్రెయిన్ సదుపాయం కూడా లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉందని, రాత్రీ పగలు తేడా లేకుండా ఆటోలలో చేపలు, రొయ్యలు లోడింగ్ అన్ లోడింగ్ చేయడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు. చేపలు, రొయ్యల వ్యర్థాలు నుంచి వచ్చే దుర్వాసన వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఫ్లూ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జనవాసాల మధ్య చేస్తున్న ఈ వ్యాపారాన్ని ప్రజలకు ఇబ్బంది లేకుండా మరో ప్రాంతానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు

డివిజన్ స్థాయి స్పందనకు 18 అర్జీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి స్పందనకు 18 అర్జీలు అందాయని ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. ఈ అర్జీలను వెంటనే పరిష్కరించి అర్జీదారులకు తెలియజేయాలని సంబంధిత కార్యాలయాల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ దైవకుమార్, ఐసిడిఎస్ సిడిపిఒ జి.ఉష, డిఎల్‌పిఒ బాలమణి, మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సాయం

ప్రజాశక్తి - గండేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

మండలం ఉప్పలపాడు గ్రామంలో పాఠశాల అభివృద్ధికి కాకినాడ వాస్తవ్యులు పైడా వెంకటేశ్వర్ రావు ఆర్థిక సాయాన్ని అందించారని ఆర్‌జెడి నాగమణి తెలిపారు. దాతకు కృతజ్ఞతలు తెలిపేందుకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు నిర్మాణానికి రూ.2.50 లక్షలు, క్రీడా పరికరాల కోసం రూ.45 వేల సాయాన్ని అందించారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాత వెంకటేశ్వర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. విద్యార్థులు వీటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు, మాజీ సర్పంచ్ ఆడబాల భాస్కరరావు, ఎంఇఒ కెహెచ్.నాయక్, పాఠశాల హెచ్‌ఎం కె.ఈశ్వరరావు, పైడా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణుని విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని జడ్.రాగంపేటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణుని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ముందుగా గణపతి పూజతో మొదలుపెట్టి, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం, స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

పలు భవనాలను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ

మండలంలోని నేమాం, జగన్మోహనపురంలో నూతనంగా నిర్మించి పలు భవనాలను ఎంఎల్ఎ కురసాల కన్నబాబు సోమవారం ప్రారంభించారు. గ్రామ సచివాలయం, ఆర్‌బికె, పాల వెల్లువ మహిళా డైరీ సహకార సంఘం భవనం, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించి మాట్లాడారు. సచివాలయం, వెల్ నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు ద్వారా సిఎం జగన్ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమానికి పెద్దపీట వేశామని, అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని ఆయన తెలిపారు.

రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంఎల్‌సి పద్మశ్రీ, ఇతర నాయకులు

స్థానిక రైల్వేస్టేషన్‌ను రూ.25 కోట్లతో ఆధునీకరించే పనులకు ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా సోమవారం శంఖుస్థాపన చేశారు. సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్ ను పూర్తిస్థాయిలో ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు. రైల్వే స్టేషన్ ముందుభాగం ఆధునీకరణ, ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, అదనపు కాలిబాట వంతెన, రెండు ఎస్కలేటర్లు, అదనపు మరుగుదొడ్లు, దివ్యాంగులకు వెయిటింగ్ హాలు స్టేషన్, సాంకేతిక దీపాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా భాష్యం, ప్రతిభ, ప్రగతి పాఠశాలలకు చెందిన విద్యార్డులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేటుకూరు సూర్యనారాయణరాజు, తుమ్మల పద్మజ, పైడా భానుప్రకాష్, సుంకవల్లి అనంత కోటిభాస్కరరావు, విత్తనాల వెంకటరమణ, చెరుకూరి రవికృష్ణ, పెద్దిరెడ్డి రవికిరణ్, ప్రసాద్, రైల్వే మోడల్ ఆఫీసర్ ఎ.రామకృష్ణ పాల్గొన్నారు.

అప్పా 3వ రాష్ట్ర మహాసభ విజయవంతం

ప్రజాశక్తి - కాకినాడ

నూతన కమిటీలో సభ్యులు

ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ (అప్పా) 3వ రాష్ట్ర మహాసభ సోమవారం స్థానిక పిల్లా మరియమ్మ ప్రాంగణంలో విజయ వంతంగా జరిగింది. తొలుతగా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నూతన విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థికి సంపూర్ణ విద్య అందేవిధంగా విద్యా విధానాన్ని తీర్చిదిద్దాలన్నారు. విద్య-వైద్య రంగాలు పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినా విద్యార్థులకు అన్ని వసతులు పూర్తి స్థాయిలో కల్పించి విద్యను సంపూర్ణంగా ఉచితంగా అందించటంతో పాటు సన్న బియ్యంతో ఆహారం, కాస్మెటిక్స్ చార్జీలు అందించాలని, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉపాధ్యా యులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఒపిఎస్‌ను అమలు చేయాలని, ప్రతి సంవత్సరం డిఎస్‌సి ద్వారా శాశ్వత ఉపాధ్యా యులను ప్రతి స్కూల్లోనూ నియమించాలని, రాష్ట్రంలో ప్రతి జిల్లాకు డిగ్రీ కాలేజీ నుంచి సివిల్స్ కోచింగ్ సెంటర్లు వరకు పూర్తిస్థాయిలో ఎడ్యుకేషన్ అకాడమీలు ఏర్పాటు చేయాలని ఈ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అనంతరం డాక్టర్ పిల్లా చంద్రం నూతన అధ్యక్షునిగా 41 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఈ మహాసభలో మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ, మాజీ ఎంఎల్‌సి అంగులూరి లక్ష్మి శివ కుమారి, పివి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్, దళిత సత్తా అధ్యక్షులు బచ్చల కామేశ్వరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎస్.కొండబాబు, పిల్లి శివకుమార్, బి.విప్లవకుమార్, కె.సింహాచలం, గుబ్బల ఆదినారాయణ, గొడుగు సత్యనారాయణ, కనకరాజు, తణుకుల యోహన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడల వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - సామర్లకోట

సభలో మాట్లాడుతున్న సునీల్, పక్కనే దొరబాబు

గ్రామీణ క్రీడల వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామని వైసిపి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చలమలశెట్టి సునీల్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న వైఎస్ఆర్ మెమోరియల్ అంతర్ జిల్లాల ఖోఖో పురుషులు, మహిళల చాంపియన్ షిప్ పోటీలను ఆయన పెద్దాపురం వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో క్యాంపు ఫైర్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడితూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగానికి సిఎం జగన్ అదిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాలపై ఆసక్తి ఉన్న యువతను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో స్థానిక డిగ్రీ కళాశాలతోపాటు, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు కృషి జరుగుతుందని తెలిపారు. ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని అన్నారు. రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్ ఖోఖో క్రీడలను ఆర్భాటంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోసెస్, కార్యదర్శి ఊబా జాన్‌కెనడిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సునీల్‌ను దవులూరి దొరబాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ ఆవాల రాజేశ్వరి, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, సామర్లకోట, పెద్దాపురం వైస్ చైర్మన్‌లు ఊబా జాన్ మోసెస్, నెక్కంటి సాయి ప్రసాద్, నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్‌లు పాలిక కుసుమ చంటిబాబు, పిట్టా సత్యనారాయణ, కో అప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, పాల్గొన్నారు.

క్యాంప్ ఫైర్‌ను వెలిగిస్తున్న సునీల్, దొరబాబు

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, కూనవరం గ్రామానికి చెందిన సుందరనీడి ఈశ్వరరావు, S/o. వెంకట సత్యనారాయణమూర్తి వ్యవసాయ భూముల ఒరిజినల్ దస్తావేజు టైటిల్ డీడ్ పడిపోయినవి. కూనవరం నుండి గొల్లవిల్లి సెంటర్‌కు జిరాక్స్ తీయించుకోవడానికి ఈనెల 15-2-2024న ఆటోలో వెళుతుండగా గొల్లవిల్లి సెంటర్ సమీపంలో కవర్లో ఉంచిన **ఒరిజినల్ దస్తావేజు టైటిల్ డీడ్ నెంబరు 4245/1980** అమలాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ మరియు టైటిల్ డీడ్ పడిపోయినవి. ఒరిజినల్ దస్తావేజు టైటిల్‌డీడ్ దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ఇట్లు: **సుందరనీడి ఈశ్వరరావు**
S/o. వెంకట సత్యనారాయణమూర్తి
డోర్ నెం. 1-18, కూనవరం గ్రామం
ఉప్పలగుప్తం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 88977 69889

షేర్ బాండ్స్ బ్యాగ్ పోయినది

ది. 26-02-2024 అల్లూరి శ్రీహరిరాజు, తండ్రి: సుబ్బరాజు, ముమ్మిడివరం నగర పంచాయతీ, పల్లిపాలెం గ్రామ వాసిని. నేను ఆక్వా ఫీడ్స్ (రొయ్యల మేత) వ్యాపారిని. మా ఇంటి వద్ద నుండి అవంతి షేర్ బాండ్స్ జిరాక్స్ తీయు నిమిత్తం బైక్‌పై ముమ్మిడివరం పోలీస్ స్టేషన్‌కు వచ్చి చూసుకొనగ అవంతి షేర్ బాండ్స్ పేపర్ బ్యాగ్ పడిపోయినది. వెంటనే వెతకగా దొరకలేదు. నా అవంతి షేర్ బాండ్ పేపర్స్ బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: **అల్లూరి శ్రీహరిరాజు**
తండ్రి: సుబ్బరాజు, డోర్ నెంబర్: 3-168
పల్లిపాలెం, ముమ్మిడివరం నగర పంచాయతి
ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 70323 36345

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు, రాజమహేంద్రవరం
ఐ.పి. నెం. 04/2024

బిట్వీన్:
బూర్లు గౌరీశంకర్ -పిటీషనర్
అండ్
1) బంక శ్రీదేవి
2) కుకునూరి మోహన్‌కృష్ణ
3) కరణం సంతోష్
4) జిగటాపు కరుణబాబు
5) బిందాన సత్తిబాబు
6) ఉద్దండి ఆనంద్
7) గళ్ళ వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను
8) జ్యోతుల రమ్యకృష్ణ
9) మిర్తిపాటి బాలరాజు
10) కొల్లి నూకరత్నం
11) ముమ్మిడి శ్రీనివాసరావు
12) సీరం శ్రావణ్‌కుమార్
13) బత్తిన రాజేష్‌కుమార్
14) గుండరపు దుర్గాప్రసాద్
15) బత్తిన దుర్గా వినయ్
16) పేపకాయల శ్రీనివాసరావు
17) వనపర్తి దుర్గాప్రసాద్
18) కోన వీరలక్ష్మి
19) జ్యోతుల ఫణికుమార్
20)మీసాల సావిత్రి -రెసాండెంట్స్

పై నెంబరు పిటీషన్ను పిటీషనర్ దాఖలు చేసియున్నాడు. సదరు పిటీషనుకు సంబంధించి నోటీసులు ఆర్డరు వేసియున్నారు. సదరు వాయిదా తేది. **ది. 01-03-2024 అయివున్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, లేక వకీలు ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

బొంగుళూరి మధుబాబు
పిటీషనరు తరపున న్యాయవాది
ప్రత్తిపాడు, సెల్: 9849138626

మహారాజశ్రీ రాజమహేంద్రవరం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 448/2022

Between:
కెనరా బ్యాంకు, దేవిచౌక్ బ్రాంచి -వాది
మరియు
1. బోయా పల్లవి, W/o. భాస్కర్, హిందు, వయస్సు 32 సం॥లు, డో.నెం. 89-11-7, గాయత్రి నగర్, హుకుంపేట, రాజమహేంద్రవరం రూరల్.
2. ఎ.వి.వి.సత్యనారాయణ, S/o. వీరాస్వామి, హిందు, వయస్సు 68 సం॥లు, డో.నెం. 79-6-3, శిరిడిసాయి వీధి, శ్యామలానగర్, రాజమహేంద్రవరం. -ప్రతివాదులు

ప్రకటన

పై నంబరు గల దావా నందు ప్రతివాదులకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా తిరస్కరించినారు. కావున పేపరు ప్రకటన ఆర్డరు వేసినారు. ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట **ది. 05-03-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ఎవరైనా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సమాధానము తెలుపుకోవలెను. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించబడును.

P.V.S.K.SOBHANADRI SASTRY
Advocate, Rajahmundry
Cell: 9848067669

In the Court of the Hon'ble Principal District Judge (MACT) at Rajamahendravaram, E.G.District
M.V.O.P. No. 251/2023

Between:
Pedapati Manga and 3 others ***...Petitioners***
AND
Lolla Suresh and 2 Others ***...Respondents***

R-1: Lolla Suresh, S/o. Dorababu, aged 18 years, Hindu, Male, Driver of the Motorcycle bearing reg. No. AP 39 HS 1450, R/o. D.no. 5-57-2, Mayapatnam, Uppada Village, U.Kothapalli Mandal, East Godavari District.

The 1st respondent menioned above may take notice that the above O.P. filed by the Petitioner claiming compensation under M.V. Act, is posted to 13-03-2024 for service of notice to the said 1st respondent by way of paper publication and hence the 1st respondent may take notice that he has to attend the Court **at 10.30 A.M. on 13-03-2024** and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.

Rajamahendravaram
Dt.20-02-2024

C.RAMA KRISHNA
Advocate for the petitioner

దావా నోటీసు

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S.No.21/2022

Between:
సలాది చిన్న సత్యన్నారాయణ ...వాది
మరియు
చిగిలిపల్లి కళ్యాణి ...ప్రతివాది

చిగిలిపల్లి కళ్యాణి, W/o.పైడినాయుడు, హిందు, వయస్సు 50 సం.రంలు, గృహిణి, డోర్‌నెం.5-9-29, ఆంధ్రాబ్యాంకు వీధి, తర్వాణీపేట, మండపేట టౌన్, మండపేట మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు JCJC.

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మింజు వలె అసలు, వడ్డీ మరియు ఖర్చులుతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాల యాపన చేయుచుండుటచే శ్రీకోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.**01-03-2024**వ తేదీకి పై శ్రీకోర్టు వారి నందు వాయిదా వున్నది. అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన ది.**01-03-2024**వ తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీకోర్టు వారి యెదుట ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీకోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీకోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది. (శ్రీకోర్టు వారి ఉత్తర్వులననుసరించి)

ఆలమూరు **మేడపాటి రవి షణ్ముఖరెడ్డి**
ది.26-02-2024 **గొలుగూరి బుల్లిరెడ్డి**
అడ్వకేట్స్, అనపర్తి.

ప్రకటన

మహారాజశ్రీ పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
Cr. I.P. No. 2/2021

మధ్య:
కొవ్వూరి శివారెడ్డి, S/o. రామారెడ్డి, హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, డోర్ నం. 125-23ఇ/1, సాయి టవర్స్ దగ్గర, చక్రధర్ హాస్పిటల్ వెనుక, వి.ఎల్.పురం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా. -పిటీషనరు
మరియు
1. నిమ్మల ధన బాలాజీ, S/o. సుబ్బారావు, హిందువు, వయస్సు 44 సం॥లు, వ్యాపారం, గ్యాస్ కంపెనీ వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
2. నిమ్మల శ్రీలక్ష్మి, W/o. ధన బాలాజీ, హిందువు, వయస్సు 37 సం॥లు, గ్యాస్ కంపెనీ వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.
3. కురెళ్ళ చంద్రశేఖర్, S/o. లజపతిరావు, హిందువు, వయస్సు 44 సం॥లు, డోర్ నం. 12-15-5/1, గాయత్రి థియేటర్ దగ్గర, హెడ్ పోస్ట్ ఆఫీసు, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా.
4. పెరవలి శ్రీదేవి, W/o. రంగ ప్రసాద్, హిందువు, వయస్సు తెలియదు, గృహిణి, డోర్ నెం. 2-116, వినాయక గుడి వీధి, వేములూరు, పశ్చిమగోదావరి జిల్లా. -రెస్పాండెంట్లు

పై గ్రంథములో పిటీషనరు, 1 మరియు 2వ రెస్పాండెంట్లుకు ఎన్నిమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ, 1 మరియు 2వ రెస్పాండెంట్లు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోనందున, శ్రీ కోర్టు వారు ఈ పత్రికా ప్రకటన ద్వారా 1 మరియు 2వ రెస్పాండెంట్లకు తెలియజేయునది ఏమనగా, **ది. 13-03-2024న శ్రీ కోర్టు వారు ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు** 1 మరియు 2వ రెస్పాండెంట్లు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు సమక్షంలో గాని హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు గాని, వాదనలు గాని తెలుపుకోవలెను. లేనిచో శ్రీ కోర్టు వారు 1 మరియు 2వ రెస్పాండెంట్ల పరోక్షంలో పిటీషను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

జి.మోహన వంశీ
రాజమండ్రి న్యాయవాది, రాజమండ్రి
ది.22-02-24 సెల్: 9441485759

In the Court of the VIth Addl. District Judge, Kakinada
G.O.P. No. 7/2024

(In the matter of the Minor Daughter by name Vedurupaka Tejaswini, Now aged 15 years, being minor to sale of the property by her mother & natural guardian Vedurupaka Dhana Lakshmi)

Between:
Vedurupaka Tejaswini, D/o. late Teja @ Tataji, Hindu, aged 15 years, being minor, Rep. by her mother and Natural guardian Vedurupaka Dhana Lakshmi. ***...Petitioner***
AND
1. Vedurupaka Rathnam
2. Nellipudi Krupavathi
3. Vedurupaka Vijayalakshmi
4. Vedurupaka Rama Tulasi
5. Vidiluri Durga Surya Rathnanjali
6. Vedurupaka Dhanalakshmi
...Respondents

జనరల్ నోటీసు

పై నెంబరు కేసులో పై మైనరు పిటీషనరు అయిన Vedurupaka Tejaswini గారి తండ్రి అయిన V.Teja @ Tataji మరణించినందున షెడ్యూలు ఆస్తిలో అయిన వాటాకి రాబడిన భాగములో మైనరు యొక్క చదువుల నిమిత్తం క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్ముటకు తల్లిగారు అయిన వెదురుపాక ధనలక్ష్మి గారికి పర్మిషన్ ఇవ్వమని పై కోర్టులో GOP No. 7/2024 పిటిషన్‌ను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తేది. 20-3-2024న వాయిదా వేసి వున్నారు.** కావున ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Former East Godavari District, currently Kakinada District, Kakinada Taluk, Samalkota Sub-Registry, Samalkota Municipality, Bhimavaram Suburb, Veerraghavapuram Village, Sy.No.2 having removed the dilapidated thatched house having Old Door No. 10-4-11, later on constructed Bungalow tailed house, having Assessment No. 1066004384, New Door No. 10-4-10 an extent of 170 sq.yards or 142.13 sq.mts site including a tailed house, bounded by and having measurments as follows.

EAST: 48 ft. or 14.63 mts., joint way between this house and house belonging to Doolla Tatabbai. **WEST:** 48 ft. or 14.63 mts site belonging to Kottu Chinnayamma. **NORTH:** 32 ft. or 9.758 mts Raja Veedhi. **SOUTH:** 32 ft. or 9.758 mts site belonging to Yalla Tatabbai.

(By Court Order)
UPPALA PRAVEEN
Advocate, Rangampeta
Kakinada, Cell: 9908827980